న్యాయ పూర్తి వివరణ

న్యాయ పరిధి : ఇతరాలు
సెక్షన్ పరిధి : పౌరహక్కులు
ఉప సెక్షన్ పరిధి : సమాచార హక్కు

## సంక్షిప్తంగా న్యాయ సమాచారం

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరునికి సమాచారము పొందే హక్కు ఉంటుంది. ప్రజా సంస్థల పనితీరులో పారదర్మకత్వము మరియు జవాబుదారీతనమును పెంపొందించుటకు, అవినీతిని నియంత్రించుటకు దోహదపడును. సమాచార హక్కు చట్టం, 2005 ద్వారా ప్రజా సంస్థల వద్ద నుండి పౌరులు కావలసిన సమాచారమును పొందవచ్చు.

## విపులంగా న్యాయ వివరాలు

'సమాచార హక్కు' అనగా ప్రజా సంస్థల అధీనములో ఉన్న సమాచారమును పొందే హక్కు మరియు

1. పత్రాలు, రికార్డులు పరిశీలించే హక్కు
2. అట్టి పత్రాలు లేక రికార్డుల కాపీలు పొందుట లేదా నోట్లు రాసుకునే హక్కు.
3. వాటి ధృవీకృత నమూనాలు పొందుట
4. ఫ్లాపీలు, వీడియో కాసెట్లు, డిస్కులు, టేపులు లేదా ఏదైన ఎలక్ట్రానిక్ రూపంలో లేదా ప్రింటు రూపంలో సమాచారం పొందే హక్కు

సమాచారం కోసం పెట్టిన దరఖాస్తును తగు కారణం లేకుండా తిరస్కరించినా లేక నిర్ణీత సమయంలో సమాచారమును అందించకపోయినా లేక కావాలని తప్పుడు సమాచారాన్ని అందించినా అట్టి అధికారికి, రోజుకి రూ' 250/- చొప్పున గరిష్టంగా రూ' 25,000 వరకూ జరిమానా విధించబడింది.

## పరిష్కార పద్ధతి

## సెక్షన్ పేరు

సెక్షన్ 6, సమాచార హక్కు చట్టం,2005

## ఫిర్యాదు ఎవరికి ఇవ్వాలి / ఎక్కడ ఇవ్వాలి ?

ఇంగ్లీషు, తెలుగు లేదా హిందీ భాషల్లో రాతపూర్వక దరఖాస్తును, రూ' నిర్ణీత ఫీజు తో (గ్రామ ప్రాంతాల్లో ఫీజు లేదు) పాటు ఈ క్రింది వారికి పంపించవచ్చు.

1. సంబంధిత కేంద్ర లేదా రాష్ట్ర పౌర సమాచార అధికారికి
2. సంబంధిత కేంద్ర  లేదా రాష్ట్ర సహాయ పౌర సమాచార అధికారికి.

## కేసు ఫైల్ చేయడం ఎలా ?

సమాచారము పొందుటకు ఎటువంటి కారణాలు చూపనవసరం లేదు పౌర సమాచార అధికారి దరఖాస్తు పొందిన 30 రోజుల లోపు  సమాచారాన్ని అందించవలసి ఉంటుంది.

ఒక వ్యక్తి యొక్క ప్రాణమునకు, స్వేచ్ఛకు సంబంధించిన సమాచారాన్ని, దరఖాస్తు పొందిన 48 గంటల లోపు అందించాలి.

ఈ క్రింది  సమాచారము బహిరంగము చేయుటకు వీలు లేదు.

1. మన దేశ సార్వభౌమాధికారమును, సమగ్రతకు, భద్రతకు, ఆర్థిక, శాస్త్రీయ ప్రయోజనాలకు మరియు విదేశీ  సంబంధాలను హాని కలిగించు సమాచారము.
2. కోర్టు ద్వారా నిషేధించబడ్డ సమాచారము
3. పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభల ప్రత్యేక హక్కులకు భంగ పరిచే సమాచారము.
4. వ్యాపార రహస్యాలు.
5. సదరు సమాచారం, నమ్మకం మీద ఆధారపడ్డ సంబంధించే పొందిన సమాచారం అయినచో
6. విదేశీ ప్రభుత్వాల రహస్య సమాచారము.
7. ఏదైనా వ్యక్తి యొక్క ప్రాణానికి, భద్రతకు అపాయము కలిగించే సమాచారము.
8. దర్యాప్తు ప్రక్రియకు లేక నేరస్తుల ప్రాసిక్యూషన్‌ను భంగపరిచే సమాచారము.
9. క్యాబినెట్ పేపర్లు, మినిస్టర్ల,  సెక్రెటరీల మరియు ఇతర అధికారుల సమాలోచనల రికార్డులు.
10. ప్రజా ప్రయోజనాలకు ఎటువంటి సంబంధం లేని వ్యక్తిగత సమాచారం

11. కాపీరైటు అతిక్రమణకు దారితీసే సమాచారం.

ఐతే, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారి సమాచారమును, బహిర్గతము చేయవచ్చు.

## తరువాత

1. నిర్ణీత సమయంలో సమాచారము అందకపోతే, ఆ పై సీనియర్ అధికారికి 30 రోజుల్లో అప్పీలు చేయవచ్చు.
2. రెండవ అప్పీలు, 90 రోజుల్లోపు, జాతీయ సమాచార కమీషను లేదా రాష్ట్ర సమాచార కమీషనుకు చేయవచ్చు.

## ప్రత్యామ్నాయ పరిష్కారం

ప్రత్యమ్నాయ పరిష్కారాలు లేవు